తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
03 మార్చి 2025
పేజీలు : 08




# ఆగిపోతున్న ఇంటి నిర్మాణాలు



**తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోనే మండలంలోని గ్రామాలలో ఇంటి నిర్మాణాలు చేసుకునే పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజలు పరిమిషన్లు తీసుకుని నెలలు గడుస్తున్నప్పటికీ ఇసుక రవాణా లేక నిర్మాణాలు చేసుకునే పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని... మున్సిపాలిటీ నుండి ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్న పత్రాలతో తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుని వారాలు గడుస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పర్మిషన్ లు ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని ఇంటి నిర్మాణాల కోసం పర్మిషన్లు తీసుకుని ఇసుక పర్మిషన్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు.**

- **ఇసుక పర్మిషన్ తీసుకుని ఇసుక రాక ఇబ్బందులు**
- **వారాలు గడుస్తున్న స్పందించని రెవెన్యూ అధికారులు**
- **పొంతన లేని సమాధానాలతో కాలయాపన**

**– తొర్రూరు మార్చి 1 (జనం సాక్షి) :** పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు అపార్ట్మెంట్లు నిర్మించుకునే బిల్డర్లు గోదారి ఇసుక అంటూ స్థానికంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని కట్టడి చేయడంలో అధికారులు చేస్తున్న శ్రమ ఎనలేనిదని, అక్రమంగా రవాణా చేసే వారిని కట్టడి చేయడంతోపాటు సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు నిర్మించుకునే వీళ్లకు కూడా ఇసుక పర్మిషన్ ఇచ్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### ఇంటి నిర్మాణ అనుమతులు ఉన్నవారికే పరిమిషన్లు



ఉన్నతాధికారుల సూచనల మేరకు మునిసిపాలిటీ, గ్రామపం చాయతీ నుండి ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్న వారికి ఇసుక పరిమిషన్లను ఉన్నతాధికారుల సూచనల మేరకు అందజేస్తామని తొరూరు తహసిల్దార్ జీ శ్రీనివాస్ తెలిపారు. ఇసుక పరిమిషన్లు ఎందుకు ఇవ్వడం లేదని తహసిల్దార్‌ను వివరణ కోరగా కొంతమంది ఇసుక పరిమిషన్ కావాలని దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అనుమతుల నిమిత్తం ఆర్డీవోకు పంపించడం జరిగిందని వారి నుంచి అనుమతి రాగానే పరిమిషన్లు అందజేస్తామని అన్నారు.

### ఇసుక పరిమిషన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భవన నిర్మాణ కార్మికులు



ఇసుక పరిమిషన్లు లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారని భవన నిర్మాణ కార్మిక సం ఘం జిల్లా నాయకులు మర్క సాంబయ్య అన్నారు. ఇసుక కట్టడి చేయడంలో రెవెన్యూ అధికారులు పోలీసు అధికా రుల సేవలు ఎనలేని వని వాటితోపాటు ఇంటి నిర్మాణం కోసం మునిసిపాలిటీ నుండి గ్రామ పంచాయతీ నుండి అనుమతులు తీసుకుని ఇసుక కోసం రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి పర్మిషన్ ఇస్తే భవన నిర్మాణ కార్మికులకు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉంటుందని అన్నారు.

# ఎన్ఐటి వరంగల్‌లో ముగిసిన స్ప్రింగ్ స్ప్రీ



**వరంగల్ బ్యూరో, మార్చి 2 (జనం సాక్షి) :** ఎన్ఐటీ వరంగల్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్ప్రింగ్‌స్ప్రీ 2025 ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సంబరాల్లో విద్యార్థులు, కళాకారులు, ప్రేక్షకులు విశేషంగా పాల్గొని, కళాత్మకత, బుద్ధిబల పరీక్షలు, సంగీతం, నాటకం, ఫ్యాషన్ మరియు వినోదంతో కూడిన అనుభూతిని ఆస్వాదించారు. పోలారాయిడ్ ఫోటోగ్రఫీలో పాల్గొన్న వారు తక్షణమే అందించబడిన పోలారాయిడ్ ఫోటోలు ద్వారా తమ జ్ఞాపకాలను సజీవంగా దాచుకునే అవకాశం పొందారు.స్ట్రీట్ ఫోటోగ్రఫీ పోటీ: కేవలం 15 నిమిషాల్లో వీధి జీవితం, సంస్కృతి గుణాత్మకంగా ఫోటోల్లో బంధించి, "ఫ్రేమ్ ఆఫ్ ఫేమ్" లో ప్రదర్శించబడింది.క్యూ ఫాక్టర్ క్విజ్: ఎన్ఐటిడబ్ల్యూ పూర్వ విద్యార్థి ఆభాస్ దాస్‌గుప్తా నిర్వహించిన ఈ క్విజ్ పోటీ చరిత్ర, క్రీడలు, పాప్ కల్చర్ తదితర విభాగాల్లో ఆసక్తికరమైన ప్రశ్నలతో ఉత్కంఠగా సాగింది. తింక్ డ్రాప్ రివీల్: ప్లింకో బోర్డు – గేమ్ ఆఫ్ స్కిల్, లక్, ఆటగాళ్లు గరిష్ట స్కోర్ కోసం ప్రయత్నించారు. వాట్స్ ఇన్ ది బాక్స్ – కళ్ళు కట్టిపెట్టిన ఆటగాళ్లు స్పర్శతోనే వస్తువులను గుర్తించాలి, నవ్వులు పూయించే క్షణాలు. పిక్చర్ పజిల్ – వైద్య రంగానికి సంబంధించిన చిత్రాలను సరైన విధంగా అమర్చడం ద్వారా విజేతలుగా నిలిచే పోటీ.

సంగీత మహోత్సవం: సోలో ఇన్‌స్ట్రుమెంటల్స్ – సంగీత క్లబ్ ఆధ్వర్యంలో తబలా, గిటార్, పియానో వంటి వాద్యాలతో సంగీత ప్రదర్శన. సోలో ఐడల్ – స్ప్రింగ్‌స్ప్రీ సిగ్నేచర్ ఈవెంట్, సంగీత ప్రదర్శనల్లో పాటలు, ర్యాప్ పాటలతో శ్రోతలను అలరించారు.

నాటక ప్రదర్శనలు: నుక్కడ్ నాటక్ – వీధి నాటక ప్రదర్శన ద్వారా సామాజిక అంశాలను ప్రతిబింబిస్తూ మానవ విలువలను చాటిచెప్పింది. అరోహణ – జూలియస్, సీజర్ కథ ఆధారంగా స్ఫూర్తిదాయక నాటకం ప్రదర్శించబడింది.

బ్లిట్జ్ బుల్లెట్ – చెస్ ఛాలెంజ్: మేధోబల పరీక్షగా, శీఘ్ర నిర్ణయాలతో ఆటగాళ్లు చెస్ పోటీలో ప్రతిభ చూపారు. తారల ప్రదర్శనలు, గ్రాండ్ ఫినాలే:ప్రసిద్ధ గాయకుడు నిఖిల్ డిసౌజా తన అద్భుతమైన సంగీతంతో శ్రోతలను మైమరపించాడు. అనంతరం "అల్లూర్" ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరిగా, డీజే నైట్ తో ఉత్సాహభరితంగా ముగిసిన వేడుకలు, సాయంత్రం ఆలస్యమైనా సందడి తగ్గకుండా సాగాయి.స్ప్రింగ్‌స్ప్రీ 2025 ఎన్ఐటీ వరంగల్‌లో మరపురాని క్షణాలను అందించడంతో పాటు, యువత కళలు, సాహిత్యం, సంగీతం, నాటక రంగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు ఓ వేదికగా నిలిచింది.

# మేడారంలో సూర్య షోటో కాన్ కరాటే పోటీలు

- **సూర్య అకాడమీ ఆధ్వర్యంలో 7వ రాష్ట్రస్థాయి క్రీడలు..**
- **యువత విద్యతోపాటు కరాటేలో ఎదగాలి**
- **రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దాసరి సూర్య**

**ములుగు ప్రతినిధి, మార్చి 02(జనంసాక్షి) :** తాడ్వాయి మండలం మేడారంలో సూర్య సూటోకాన్ కరాటే పోటీలను కళ్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ధనసరి సూర్య హాజరై ప్రారంభించారు. ఆదివారం తాడ్వాయి మండలం, మేడారం కల్యాణ మండపంలో సూర్య షోటో కాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 7వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ నిర్వహించిగా, ముఖ్య అతిధులుగా హాజరై కరాటే




పోటీలను ప్రారంభించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య ఈ సందర్భంగ మాట్లాడుతూ, భారత దేశంలో కరాటేను 1969లో సెన్సీ మిస్త్రి భారతదేశానికి కరాటేను పరిచయం చేశాడాని, అతను జపాన్ నుండి భారతదేశపు మొట్ట మొదటి బ్లాక్ బెల్ట్ కరాటే బోధకుడిగా వచ్చాడని గుర్తు చేశారు. యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో మిగతా 2లో..

# ఎండిన వరిపొలానికి రూ.50 వేలు పరిహారం చెల్లించాలి

- **సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి**
- **ఎండిన పొలాలను పరిశీలించిన సీపీఎం బృందం**

**పాలకుర్తి, మార్చి 2(జనంసాక్షి) :** చెరువులు, కుంటల్లో నీరు లేక సాగునీరు రాక ఎండిన వరి పొలానికి ప్రభుత్వం రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని శెవ్వ సోమయ్యకు చెందిన ఎండిన వరి పొలాన్ని సీపీఎం బృందం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ఎకరం పొలం పండించడానికి అరు బోర్లు వేసి రూ. 4 లక్షలు అప్పు చేసినట్లు రైతు వివరించారని తెలిపారు. ప్రభుత్వం రైతు



సమస్యలను పట్టించుకోకపోవడం వల్లనే రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఏండ్ల క్రితం ప్రారంభమైన పాలకుర్తి రిజర్వాయర్ పనులు ఇంత వరకు పూర్తికాలేదని దీంతో భోర్లలో నీరు లేక పొలాలు ఎండి పోతున్నట్లు మిగతా 2లో..

# ఘనంగా మల్లన్న జాతర

**సారంగాపూర్, మార్చ్ 2(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో చించోలి (ఎం)గ్రామంలోని అతి పురాతనమైన మల్లన్న స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటారు. దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మల్లన్న స్వామికి పూజారులు ప్రత్యేక పూజలు చేసి అంబళ్లను వండి నైవేద్యంగా పెట్టారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహన ఆధ్వర్యంలో టీవీ షో జబర్దస్త్ ఆర్టిస్టులు ఇమ్యూనల్,





నూకరాజు, ఆసియా నృత్య ప్రదర్శనలో పాల్గొనీ అలరించారు. చిన్నారుల భరతనాట్యం మరియు హాస్య ప్రదర్శన సంస్కృతిక, ప్రదర్శనలు పలువురుని, ఆకట్టుకున్నాయి. ఆదివారం నాడు అన్నదానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**చెన్నారావుపేట, మార్చి 2(జనం సాక్షి):** ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి మాలోతు సాగర్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. అమీనాబాద్ మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మాలోత్ సాగర్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ లో ఎంపికైనట్లు తెలిపారు. ఎన్ఎంఎంఎస్ కు ఎంపిక అయిన విద్యార్థి సంవత్సరానికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా వీరికి మెరిట్ స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభ పరీక్షను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి మాలోత్ సాగర్ ను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## మేడారంలో సూర్య షోటో కాన్ కరాటే పోటీలు



రానించాలని అన్నారు. అదేవిధంగా కరాటే పోటీలలో గెలిపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఎంఈవో రేగ కేశవ రావు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కరాటే, యోగ కోచ్ పాయం సురేష్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి పీరిల వెంకన్న, మేడారం గ్రామ యూత్ అధ్యక్షులు సిద్ధబోయిన రానా రమేష్, సిద్ధబోయిన బోజారావు, కుర్సం రవి, మైపతి సంతోష్ కుమార్, చందా హన్మంతరవు, గొంది లక్ష్మణ మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్ప నేతాజీ, బొజ్జ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్స్‌కు శిక్షణ

**వరంగల్ ఈస్ట్, మార్చి 02 (జనం సాక్షి) :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ 2024 ద్వారా వివిధ సబ్జెక్టులలో ఎంపిక కాబడిన ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్స్, భాషా పండితులకు శిక్షణ కార్యక్రమం వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేయనైనదని జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ తెలిపారు. జనగాం, హనుమకొండ, వరంగల్, ములుగు, భూపాల్ పల్లి, మహబూబాబాద్ జిల్లాలలో ఎంపిక కాబడిన 602 స్కూల్ అసిస్టెంట్స్ అందరూ 4.3.2025 నుండి 6.3.2025 వరకు నిర్వహిస్తున్న శిక్షణ లో కింద తెలిపిన శిక్షణా కేంద్రాలలో సబ్జెక్టు వారీగా హాజరు కావాలని అన్నారు.

1. జి హెచ్ ఎస్ కరీమాబాద్ లో తెలుగు స్కూల్ అసిస్టెంట్స్, భాషా పండితులు, బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్స్
2. జి హెచ్ ఎస్ శంభునిపేట లో సాంఘిక శాస్త్రం, గణితము, హిందీ స్కూల్ అసిస్టెంట్లు, హింది భాషా పండితులు
3. జి హెచ్ ఎస్ రంగషాయిపేట్ లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ పీడీలు, పిఇటీ లకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణా కార్యక్రమం ఉదయము 9 నుండి సాయంత్రము 5 గంటల వరకు ఉంటుందని, శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులు వారు బోధించే సబ్జెక్టు టెక్ట్స్ బుక్స్ వెంటతెచ్చుకోవాలని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి, మార్చి2 (జనం సాక్షి) :** తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భీమదేవరపల్లి మండల ములకనూరు అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్జల రమేష్ ,చిట్కూరి అనిల్ ,బొల్లంపల్లి రాజు ,మాడుగుల చింటూ,అరవింద్ గౌడ్, దిలీప్ డీజే రాజు,బొల్లంపల్లి రంజిత్, చిట్కూరి నితిన్, నిఖిల్,మహేష్ సందీప్,వేణు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం

- సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు బ్యూరో,మార్చి02(జనం సాక్షి):** సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుబాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడారు. హైదరాబాద్ లో సైక్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ములుగులో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 50 మంది క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొన్నారని, అందులో రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరైనా ములుగు జిల్లా కు అవార్డు తీసుకొస్తే వారికి తన సొంత డబ్బులతో సైక్లింగ్ పోటీలో పాల్గొనే సైకిల్ బహుమతి గా ఇస్తానని బాదం ప్రవీణ్ అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి..



**పెద్దవంగర, మార్చి 2 (జనంసాక్షి) :** మండలంలో వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన బొల్లు సాయిలు కుమార్తె వివాహ వేడుకలో మాజీ మంత్రివర్యులు,ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సుభాష్,కుమార్, దంతాలపల్లి జనార్ధన్, ఉషయ్య, బానోత్ శంకర్,మల్లయ్య,సతీష్, యాకయ్య,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరిపొలానికి రూ.50వేలు పరిహారం చెల్లించాలి

తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్, ఇర్రి ఆహల్యా, చిట్యాల సోమన్న, మాచెర్ల సారయ్య, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, కనకచారి ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, మార్చి 2 (జనం సాక్షి):** భూపాలపల్లి నియోజవర్గంలోని వివిధ గ్రామాలతో పాటు, పరకాల, నర్సంపేట పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాళ్లలో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలు, కుంటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేశారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మహదేవపూర్ :మార్చి 2 (జనంసాక్షి) :** మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు . మహిళా నాయకురాలు కార్యకర్తలు హాజరై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీధర్ రావు 88వ జయంతి వేడుకలను హాజరై ఘనంగా జరుపుకున్నారు. శ్రీపాద విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజకీయములో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఆయన మంథని నియోజకవర్గంలోని ప్రజల కు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను అనునిత్యం పరిష్కారానికి కృషి చేశారని మన ప్రాంత అభివృద్ధికి పాటుపడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. మాజీ సింగిల్ విండో చైర్మన్ రావు. మండల పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ .మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ మాజీ ఎంపీపీ రాణిబాయి. మాజి ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్. అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు. ఎస్సీ సెల్ మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతానికి సేవ చేయడమే లక్ష్యం

- డాక్టర్ ఈక మహేష్

**కొత్తగూడ మార్చి 2 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో మహాదేవ్ పిల్లల హాస్పటల్ ను కాంగ్రెస్ నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య ప్రారంభించడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో పిల్లల ఆస్పత్రి ప్రారంభం కావడం ఏజెన్సీ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం డాక్టర్ మహేష్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ లో ఇక్కడే పుట్టి పెరిగి చదువుకొని వైద్యం లో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నానని ఈ ప్రాంతానికి వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో మా తల్లిదండ్రుల కోరిక మేరకు ఈ ప్రాంతంలో పిల్లల ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, మాజీ ఎంపీపీ విజయ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి,తుడుం దెబ్బ అధ్యక్షులు పూనెం సందీప్ పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం అందించాలి

**◆ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బోడ నరేందర్**

**జనగామ ప్రతినిధి, మార్చ్ 2(జనంసాక్షి):** జనగామ మండలం మరిగడి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలోఎండిపోయిన వరి పంటలను సందర్శించి పరిశీలించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బోడ నరేందర్ మాట్లాడుతూ జనగామ మండలం ఎప్పటికీ కరువు కాటకాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గత ఐదు ఆరు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక సందర్భాలుగా బొమ్మకూరు వెల్దండ లద్నూర్ డ్యాముల ను నింపి దేవాదుల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని జనగామ జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ ఇరిగేషన్కి వినతి పత్రాల ద్వారా తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా మండలంలోని 21గ్రామాల రైతాంగం బోరు బావిలలో నీరు లేక ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వలన రైతులు వేసిన వరి పంటలు మొత్తం ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారాసర్వే చేయించి ఎకరానికి 50,000 చొప్పున రైతాంగానికి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఇప్పటికే రైతులు ఎకరాకు 30వేలు రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్నారని ఉన్న పంటలు పండాలంటే దేవాదుల కాల్వాల ద్వారా నీటిని విడుదల చేసి ఒక్క గ్రామానికి వారం రోజులు చొప్పున మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి నీటిని విడుదల



చేయాలాన్నారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్ నాయకులు బోడ రాములు కూరాకుల శ్రీను బాల్నే మల్లేష్ కాసాని గట్టయ్య బండి సుధాకర్ గుగులోతు రాములు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

**మల్హర్, మార్చి 02(జనంసాక్షి) :**భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరది లోని కొయ్యూరు గ్రామంలో ఆదివారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీ పాద రావు 88వ జయంతి సందర్భంగా నేడు మల్హర్ మండల కొయ్యూరులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్ ఆధ్వర్యంలో కొయ్యూరులో శ్రీపాద రావు జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుచూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జరిచేయడం అభినందనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రా



ష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకు వెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారని కొనియాడారు.తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటిక



ప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రి,మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐతే రాజిరెడ్డి ఎక్స్ జడ్పిటిసి ఐత కోమల,మల్హార్ మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి,జిల్లా ప్రధాన కార్యదర్శి మండల్ రాహుల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

**మహా ముత్తారం, మార్చి 2 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఘనంగా శ్రీపాదరావు 88వజయంతి వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయశ్రీ దుద్దిళ్ళ శ్రీ పాద రావు గారి 88వ జయంతి సందర్భంగా మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శ్రీపాద రావు జయంతి సంద ర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు గారు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి



కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహి ంచడం అభినం దనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించార న్నారు. అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకి ఉప ముఖ్యమంత్రి వర్యులకి మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , EX ZPTC సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశిరాజ్, PACS మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లుగౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, EX జెడ్పిటిసి చిదం బాపు,మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ అట్టెం రమేష్, సెక్రటరీ మోత్కూరి రవి, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, మహా ముత్తారం, పోలంపల్లి, బోర్ల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు, లింగమల్ల రాజయ్య, రామినేని వెంకటరాజం,మాలోతు నవరాం నాయక్, మహా ముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం లింగయ్య, తాటి పోచయ్య, చిట్టూరి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు,హట్కార్ కొండ గొర్ల అశోక్, ఆత్కూరి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధైర్యపడద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**◆ మాజీఎంపిపి మలహల్ రావు**



**మల్హర్, మార్చి 02(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్ర పరదిలోని పెద్ద తూండ్ల గ్రామంలోని ఎస్సి కాల నికి చెందిన నక్క దుర్గయ్య అనా రోగ్య కారణలతో మృతి చెందా డు. మృతుని కుటుంబాన్ని మాజీ ఎంపిపి మలహల్ రావు పరామర్శించి వారి కుటుంబా సభ్యులకు కొంత ఆర్థిక సహాయం చేసినారు. మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పుతూ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందించాలి

**◆ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**



**బచ్చన్నపేట, మార్చి 2 (జనంసాక్షి):** ఎండాకాలంలో ఎండిన వరి పంటలకు నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పంటలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా ఎనమరేషన్ చేయించి ఎకరానికి 50,000 చొప్పున రైతాంగానికి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్.మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్.నాయకులు పోత్కనూరి కనకాచారి. కుడుదుల సిద్దయ్య. జేరిపోతుల జగన్. కడకంచి బాలరాజు. గంధ మల్ల కిష్టయ్య. కొలుగూరి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఉపాధ్యాయుడికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



**కాళేశ్వరం,మార్చ్ 02,(జనంసాక్షి) :**కాళేశ్వరం గ్రామానికి చెందిన మానెం శ్రీనివాస్ గతం లో పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని లోని సీతానగర్లో ఉన్న శ్రీ సరస్వతి హైస్కూల్ లో విద్యాబోధన చేశాడు. ప్రస్తుతం అతను అనారోగ్య కారణాలతో బాధపడుతున్నాడు. ఆ పాఠశాలలో 2003 నుండి 2009 వరకు చదువుకున్న విద్యార్తులు అందరూ కలిసి 1,50,000 రూపాయలు జమ చేసారు. పాఠశాలలో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయుడు మానెం శ్రీనివాస్కు రూ. 1.50 లక్షల రూపాయల ఫిక్సెడ్ డిపాజిట్ను పూర్వ ఉపాధ్యాయులు అయ్యంగార్,తిరుపతి రెడ్డి, సత్యనారాయణ తో కలిసి కాళేశ్వరం లో ని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారిని కలిసి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీధర్, కళావతి,మల్లేశ్వరి,సంతోష్, విజయ్, నరేందర్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

◆ అలరించిన విద్యార్థుల నృత్యాలు



**చెన్నారావుపేట, మార్చి 2 (జనంసాక్షి):** మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆటపాటలతో తమ నైపుణ్యాన్ని అలాగే నృత్యాలతో పలువురిని అలరించారు. అదేవిధంగా విద్యార్థులకు ఉండవలసిన ముఖ్య లక్షణాలు విద్యార్థి యొక్క వ్యక్తిత్వ వికాసం నేటి సమాజంలో యువతపై ప్రభావం చూపుతున్న అంశాల గురించి ప్రిన్సిపాల్ సిహెచ్. జ్యోతి విద్యార్థులకు వివరించారు. ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే విద్యార్థులకు ఎటువంటి లక్షణాలు ఉండాలి ఏ విధంగా ముందుకెళ్లాలి అనే అంశం పైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తమ యొక్క భావాలను వ్యక్తపరుస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఏ విధంగా ఎదగాలి అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందని విద్యార్థి దశలోనే తమ యొక్క సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలకు సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సధాకర్, రవి, మహేందర్, మౌలాల్, నల్ల తీగల యాకయ్య, రాము, అర్జున్, షరీఫ్, రాజేందర్, సురేష్, సాయిబాబా, జగదీష్, యాకూబ్, శంకర్, అశోక్, రమేష్, మంజుల, పావని, రమ్య, మీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత స్టేషన్ ముందు గేట్లు తొలగింపు




**ములుగు బ్యూరో,మార్చి02(జనంసాక్షి):** 25 ఏళ్ల తర్వాత ములుగు ఎస్పీ డా. శబరిష్.పి ఆదేశాల మేరకు ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎన్హెచ్ 163 జాతీయ ప్రధాన రహదారికి అడ్డుగా ఉన్న గేటును తొలగించి సామాన్య ప్రజలకు దారి సుగుమము చేసిన ఏటూరునాగారం పోలీసులు,2001సంవత్సరములో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ఉన్న అప్పటి గత రహదారి వెంబడి ప్రజల వాహనాల రాకపోకలు జరుగుతుండేవి,ఇది రెక్కి చేసిన అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ రెండు ట్రాక్టర్లలో డైరెక్షన్ మైన్స్ అమర్చి ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌కి ఎదురుగా పార్కింగ్ చేసి పోలీస్ స్టేషన్ ని ప్రేల్చి వేసే ప్రయత్నం చేశారు.ఈ ఘటనలో ఒక సాధారణ పౌరుడు మరియు ఒక ఫారెస్ట్ అధికారితో పాటు ముగ్గురు పోలీసులు మరణించడం జరిగింది.అప్పటి నుండి నేటి వరకు ఏటూరునాగారం పోలీసులు ఈ లాంటి మావోయిస్టు దాడులు పునరావృతం కాకుండా, పోలీస్ స్టేషన్ భద్రత చర్యలలో భాగంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా నుండి వెళ్లే ఎన్హెచ్ 163 ప్రధాన రహదారి మూసివేసి వాహనాల రాకపోకలను ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ ఎదురుగా నుండి ఏటూరునాగారం వైపు మళ్లించడం జరుగుతుండేది.ఈ మధ్యకాలంలో జరిగిన వరుస పోలీస్ ఎదురుకాల్పులలో సిపిఐ మావోయిస్టు ముఖ్య నాయకులతో పాటు జెఎండబ్ల్యూపి డివిజనల్ కమిటీకి చెందిన ఏటూరునాగారం మహాదేవ ఏరియా కమిటీ చెందిన దళం మరియు ఎల్లందు నర్సంపేట దళం పూర్తిగా తెలంగాణలో అంతరించుకపోయాయి. అంతేకాకుండా ములుగు పోలీస్ మావోయిస్టు కుటుంబ సభ్యుల కొన్ని లింగ్ మావోయిస్టుల లొంగుబాటు కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయడం వలన పెద్ద ఎత్తున సిపిఐ మావోయిస్టు సభ్యులు మరియు నాయకులు లొంగిపోవడం జరుగుతుంది. ములుగు జిల్లా పోలీస్ మావోయిస్టు కార్యకలాపాల కట్టడికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది.ములుగు జిల్లాలో సిపిఐ మావోయిస్టు పార్టీ కదలికలు పూర్తిగా అంతరించిపోయినందున సామాన్య ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని 25 ఏండ్ల తరువాత ఏటూరునాగారం పోలీసులు జాతీయ రహదారికి అడ్డుగా ఉన్న గేట్లు తెరచి ప్రజల వారి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పునఃప్రారంభించడం జరిగింది.మావోయిస్టు రహిత జిల్లాగా ములుగును మార్చడం కోసం ములుగు పోలీస్ అహర్నిశలు కృషి చేస్తుందని,ప్రజల రక్షణ ధ్యేయంగా మరియు శాంతి భద్రతల అదుపులో ములుగు జిల్లా పోలీస్ లు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ములుగు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేసినారు.



# లింగగిరి గ్రామంలో పల్లె పల్లెకు మెపా కార్యక్రమం

◆ ప్రతి గ్రామంలో ముదిరాజ్ యువతను చైతన్యపరచడమే మెపా లక్ష్యం

◆ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



**చెన్నారావుపేట, మార్చి 2(జనంసాక్షి) :** ఆదివారం మండలంలోని లింగగిరి గ్రామములో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన పల్లె పల్లెకు మెపా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్‌తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పల్లె పల్లెకు మెపాను విస్తరించి ముదిరాజ్‌లలో విద్య, ఉద్యోగ సాధికారత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ లను చైతన్య పరచడమే మెపా లక్ష్యమని అందులో భాగంగానే లింగగిరి గ్రామానికి రావడం జరిగిందని భవిష్యత్ లో ప్రతి గ్రామాన్ని సందర్శిస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఇప్పుడు పుట్టే పిల్లలకు పేరు చివరన ముదిరాజ్ అని పెట్టుకోవాలని అలా పెట్టడం వలన మనం ఎవరు ఎంత జనాభా అనేది తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామ కృష్ణ, నీరటి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి తాడెం వినయ్, స్థానిక లింగగిరి గ్రామ కుల పెద్ద మనిషి తాడెం రామచంద్రు, సాదబోయిన అశోక్, సొసైటీ అధ్యక్షులు సాదబోయిన రాజు, సభ్యులు కుక్కల రామచంద్రు, దాసరి రాజు, దాసరి కట్టమల్లు, దాసరి నాగమల్లు, ముదిరాజ్ యువకులు కుక్కల అనిల్, కరకాల రణదీప్, తాడెం కార్తీక్, సాదబోయిన రాజ్ కుమార్, సాదబోయిన శ్రీకాంత్, మేడం కిరణ్, కాట శ్రీకాంత్, కుక్కల రాజు, కుక్కల సాయి కుమార్, కాట మహేష్, పాల్గొన్నారు.

# ఖాదర్ పేట హనుమాన్ దేవాలయ కమిటీ ఎన్నిక





**చెన్నారావుపేట, మార్చి 2(జనంసాక్షి):** మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో హనుమాన్ దేవాలయ కమిటీ చిట్టి కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూస రవికుమార్, ఉపాధ్యక్షులుగా నిలిగొండ సూరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల రాజ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా ఉప్పుల దేవేందర్, కొనుకటి రాజు, నవీన్, గూడ మహేందర్, కూస శ్రీను, మధు, చాపల మధు, కూస సాయిలు, తోటకూర రాజేష్, గుంటి రాజేందర్, దామెరుప్పుల శేఖర్, శ్రీను, వీరమల్ల మహేందర్, కూస సుదర్శన్, నరంశెట్టి రాజు, సింగిరెడ్డి సురేష్, పెండ్లి రాజేందర్, ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# అజాత శత్రువు శ్రీపాద రావు జయంతి వేడుకలు



**కాళేశ్వరం, మార్చి 02, (జనంసాక్షి)** :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా ఆదివారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాద రావు విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రమ్య ,రాజబాబు దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, లేతకరి రాజబాబు, మేస్నని అశోక్, మాడుగుల పవన్ శర్మ, మంగాయి లక్ష్మణ్, బందెల సత్తమ్మ, రేవెల్లి నాగరాజు, గంధసిరి సత్యనారాయణ, మధుసూదన్, షేక్ జానీ, బాబా,షకీల్,సీతయ్య,అరుణ్, లోకుల పోచం, ఇమ్రాన్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, శ్రీపాదరావు అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

◆ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)



**భూపాలపల్లి, మార్చి 2 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రామిక భవన్ నందు స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు స్మారన్ అధ్యక్షతన నిర్వహించగా. ముఖ్య అతిథులు రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్న జిల్లాలో విడుదల చేసి ఈ జిల్లాలో విడుదల చేయకపోవడంలో ఏంటి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్లో 30 శాతం నిధులను విద్యా భివృద్ధికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు అద్దె భవనాల్లో నడుస్తున్న కళాశాలలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని సూచించారు .విద్యారంగంలో ఉన్న సమస్యలన్ని వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వికాస్, శ్రావణ్ కుమార్, రాకేష్ , రచన, అస్త్ర, నితీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# డంపుయార్డు పనులు అడ్డుకున్న భూనిర్వాసితులు



**మల్హర్,మార్చి 02(జనంసాక్షి) :** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 తవ్వకాల్లో భాగంగా శనివారం రాత్రి ఓసిపి పనులను తాడిచెర్ల లోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు భూ నిర్వాసితులు అడ్డుకున్నారు. డంపుయార్డు ఏర్పాటుకు భూమి చదును చేస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న స్థానిక నిర్వాసితులు అక్కడికి చేరుకుని పనులు అడ్డుకున్నారు. దీంతో ఓసిపి అధికారులు పనులు విరమించి వెళ్లిపోయారు. ఓసిపి వల్ల దు మ్ము, ధూళి తినే ఆహారం, నీరు కలుషితం అవుతుందని తమ గృహాలు బీటలు వారుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండా డంపింగ్ యార్డు పనులు చేపట్టడం పట్ల భూ నిర్వాసితులు కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు భూ నిర్వాసితులు తెలిపారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మార్చ్ 2, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణం లోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, దాతల కోరిక మేరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 317వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్త దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, నారాయణ, చెందుపట్ల లింగమూర్తి, యండి యుసుఫ్, నాగుల ప్రఖ్యత్, దాసరి లక్ష్మణ్, ఏలూరి నరేష్ పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన కమిషనర్

◆ అశోక జంక్షన్ పోలీసు హెడ్ క్వార్టర్ వద్ద సిబ్బంది హాజరు పరిశీలన







**వరంగల్ ఎంజీఎం,మార్చి 2(జనంసాక్షి):** పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ .అశ్విని తానాజీ వాకడే అన్నారు.నగర పరిధిలో కొనసాగుతున్న శానిటేషన్ నిర్వహణ పనులను బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఆదివారం ఉ.5 గం. ల ప్రాంతంలో హన్మకొండ ప్రాంతంలో ఆకస్మికంగా తనిఖీలు చేసి సిబ్బంది అటెండెన్స్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.బల్దియా పరిధిలోని 3వ డివిజన్‌తో పాటు హన్మకొండ అశోక జంక్షన్, అంబేద్కర్ జంక్షన్ ప్రధాన రహదారి ప్రాంతంలో శానిటేషన్ తీరును పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ చెత్త తరలింపు చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్వహిస్తున్న లాగ్ బుక్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిని శుభ్రం చేసే స్వీపింగ్ మిషన్‌ల సంబంధిత లాగ్ బుక్ పరిశీలించి ఎన్ని కిలోమీటరులు శుభ్రం చేశారో డ్రైవర్‌లను అడిగి తెలుసుకున్నారు.అంతకు ముందు పారిశుధ్య సిబ్బంది వారికి కేటాయించిన పరిధి తో పాటు ఆరోగ్య పరిస్థితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ మార్గ నిర్దేశనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏంహెచ్ఓ డా.రాజేష్ శానిటరీ ఇన్స్పెక్టర్‌లు అనిల్ నిరంజన్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కుమ్మరి రామ్మూర్తి



**పెద్దవంగర, మర్చి 02(జనంసాక్షి) :**మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఇటీవల క్యాన్సర్‌తో బాధపడుతూ మరణించిన తాటిపాముల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి భార్య పూలమ్మకు 25 కేజీల రైస్ ను జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ ఆదేశాల మేరకు ఇచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని సంపాదనే ధ్యేయంగా పనిచేయకూడదని, సంపాదనలో కొంత భాగం సహాయం చేయడం నేర్చుకోవాలని అన్నారు. ఆయనతోపాటు తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి, మాజీ వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్, మద్దెల సురేష్, పల్లె కొమరమల్లు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి బంజారా సేవా సంఘం చేయూత



**చిట్యాల, మార్చి 2 (జనంసాక్షి) :**ఇటీవల మండలంలోని అందుకు తండా శివారు ఒంటిప్ప తండ గ్రామవాసి అజ్మీర రాము అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆదివారం ఒంటిప్ప తండా గ్రామంలోని ఉద్యోగులు, స్నేహితులు,బంజారా సేవా సంఘం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ 27,500 ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు భూక్య కిషన్, నాయక్ అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మలాల్, లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు భూక్య సాయిరాం, కార్యదర్శి బానోతు ప్రవీణ్, ట్రెజరీ భూక్య రాజు నాయక్, కార్యవర్గ సభ్యులు భూక్య జయపాల్, భూక్య రవీందర్, భూక్య శ్యామల సింగ్, మాలోతు రమేష్, బానోత్ ప్రసాద్, గుగులోత్ వినోద్, భూక్య బాబీ, భూక్య శ్యామల సింగ్, భానోత్ పృథ్వి, భూక్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య



**నర్సంపేట, మార్చి 2 (జనంసాక్షి) :** నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు మాజీ ఎంపీపీ వారి కూతురు సాయి రసజ్ఞ అఖిల్‌తో జరిగిన మూడుముళ్ల అనురాగ బంధంలో ఒకటైన శుభవేళ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆశీస్సులతో నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, వెలుదంటి వేణు హలవత్ సాలూకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


# వికలాంగుడికి బియ్యం నిత్యావసర సరుకుల వితరణ

◆ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**గణపురం,(జనంసాక్షి):** గణపురం మండల కేంద్రా నికి చెందిన నిరుపేద కుటుంబం వికలాంగుడు గజ్జల సాంబయ్య గణపురంలో రోడ్డు వెంట వెళుతుంటే చూసి చలించి మానవ త్వంతో చెలించి వెంటనే జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గజ్జల సాంబయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారికీ నిత్యవసర సరుకులు బియ్యం(25) కిలోల బ్యాగ్ కొనిచ్చా రు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధా లుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర,(జనంసాక్షి):**తొర్రూరు మండలంలోని రెడ్డి గార్డెన్లో పెద్దవంగర మండలానికి చెందిన గోపు భద్రయ్య లక్ష్మీ దంపతుల కూతురు సారిక సాయి విశాల్ వివహామహొత్సవా వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి,ఝాన్సి రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ , రంగు మురళి, బానోతు గోపాల్ , పొడిశెట్టి సైదులు, జాటోత్ వెంకన్న, శ్రీనివాస్, ఎండి జానీ పాషా, బిస్ హరికృష్ణ, బత్తుల నరేష్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ యువజన నాయకులు,పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న పుట్ట మధు



**మల్హర్, మార్చి 02(జనంసాక్షి) :**మండలంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.భూపాలపల్లి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సమ్మయ్య నాయక్ పుత్రిక రచన పృథ్వీ రాజ్ నాయక్ వివాహ వేడుకల్లో మరియు కిషన్ రావు పల్లి గ్రామంలో సంధ్యారాణి ప్రశాంత్ వివాహ వేడుకల్లో, మల్లారం గ్రామంలో సుంకు రామన్న పటేల్ పుత్రిక హర్షిత పటేల్ పవన్ కుమార్ పటేల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమం లో జాగరి హరీష్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి,గోనె శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి కల్యాణానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన దేవస్థాన చైర్మన్



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 02 , (జనంసాక్షి) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 6 నుండి 14 వరకు జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం 12న జరుగు శ్రీ బొగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొం డలోని ఆయననివాసంలో బుగులువెంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు పాలక మండ లి సభ్యులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కళ్యాణా నికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, బ్రాహ్మణ పెల్లి రవీందర్ శర్మ, తాళ్ల పెల్లి బుచ్చయ్య, పుల్యాల నారాయణరెడ్డి, ఎనగందుల రత్నాకర్ రెడ్డి, గోలి రాజశేఖర్, కొలిపాక రాజు,గనగోని రమేష్,చల్ల వెంకట్రమణ దేవి, చెట్కూరి రవి,భూక్య శ్రీనివాస్,డాక్టర్ వేముల వెంకటేశం,పుల్కా స్ రాజయ్య, ఎడమ అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన నాయకులు



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 02, (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన పండుగ రమేష్ - లలిత కూతురు భూమిక, పర్శ రాజు- రజిత దంపతుల కుమారుడు క్రాంతి వివాహం డివిజన్ కేంద్రంలోని సిరిపురం గార్డెన్‌లో అంగరంగ వైభవంగా ఈ వివాహ వేడుకలకు కబడ్డీ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి నూతన వధూవరులను ఆశీర్వ దించారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర నాయకుడు బొజ్జ పెల్లి సుభాష్, బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజి రెడ్డి, మండలాధ్యక్షుడు చట్ల వెంకటరమణ గౌడ్ తది తరులు వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు.

# రోడ్లకు ఇరువైపుల నాటిన మొక్కలను సంరక్షించాలి

◆ జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్



**చెన్నారావుపేట, మార్చి 2(జనంసాక్షి):** రోడ్లకు ఇరువైపుల నాటిన మొక్కలను సంరక్షించాలని అనూజ్ అగర్వాల్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని దేవుని తండాకు వెళ్లే ప్రధాన రహదారిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో రోడ్లకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపుల నాటిన మొక్కలను పశువులు మేయకుండా చుట్టూ కంచెలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వేసవిలో మొక్కలు ఎండి పోకుండా నీటిని అందిస్తూ సంరక్షించాలని సూచించారు. అలాగే రోడ్లకు ఇరువైపుల నాటించిన మొక్కలను పరిశీలించి అటవీ శాఖ సిబ్బందిని ఆయన అభినందించారు. ఆయన వెంట నర్సంపేట ఎఫ్ ఆర్ వో రవి కిరణ్, నెక్కొండ సెక్షన్ ఆఫీసర్ సరిత, బీట్ ఆఫీసర్ యోగి, అటవీ సిబ్బంది, పాల్గొన్నారు.

## తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజన్న పుట్టినరోజు వేడుకలు

- తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన వ్యక్తి రాజన్న
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్





**భీమదేవరపల్లి,మార్చి 02(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ వీరుడు రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్,తాటికొండ రాజన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.భీమదేవరపల్లి మండలంలోని ములకనూరు అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్,రాజన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ముల్కనూర్ సుధాకర్ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను ఎమ్మెల్యే పదవికి,అరోజులో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష కోసం తెలంగాణ ఉద్యమ జెండా పట్టుకుని రాష్ట్ర సాధన ఉద్యమంలో బయలుదేరిన తాటికొండ రాజన్న, పేరు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా గణపురం నియోజకవర్గంలో తిరుగులేని నాయకునిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా తిరుగులేని గెలుపు అన్నారు.రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రిగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా నమ్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా నీకానికి సేవలు అందించినటువంటి దళిత మాదిగ పులి బిడ్డ డాక్టర్ తాటికొండ రాజన్న యావత్ రాష్ట్ర మాదిగ జాతి అస్థిత్వాన్ని కాపాడడంలో ముందుండేటువంటి వ్యక్తి రాజన్న అని అన్నారు.ఎమ్మార్పీఎస్ అవిర్బావం జరిగిన నాడు మంద కృష్ణ మాదిగ వెంట నడిచినటువంటి నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, శారద,తదితరులు పాల్గొన్నారు.

## యువత శక్తిని నిర్వీర్య పరుస్తున్న పాలకుల విధానాలు

- ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్




**ములుగు ప్రతినిధి, మార్చి 02(జనంసాక్షి) :** దేశ అభివృద్ధికి వెన్నెముక అయినా యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. ఈరోజు అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్, వరంగల్ లో ఏఐఎఫ్ డివై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్కృతి లాంటి అనేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానొస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని దీనివలన యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను ఈ సమావేశం ప్రకటించిందని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ, యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు మంద రవి, నీల రవీందర్, డి మధుసూదన్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, మార్చి 02 (జనంసాక్షి) :** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి సోమ నరసయ్య చంద్రకళ దంపతుల కుమారుడు తోటకూర కృష్ణ- సోనీ దంపతుల వివాహ వేడుకలు దేవరప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో జరగగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు, ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ పళ్ళ సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, ఏల సుందర్, మేకల సంపత్ కుమార్, షీలా తిరుమలేష్ , జోగు సోమ నరసయ్య తోటకూరి కృష్ణ, వంగ అర్జున్ , తోటకూరి దశరథ, తోటకూరి గంగరాజు, ఆలకుంట్ల యాదగిరి, ఎల్లబోయిన గిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ సౌత్ జోన్ జాతీయ స్థాయికి ఏంపికైన జిల్లా క్రీడాకారులు



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 02 , (జనంసాక్షి) :** నల్గొండలో జరిగే4వ సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలకు జనగామ జిల్లా నుండి 9 మంది క్రీడాకారులు ఏంపికైన ట్లు జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జూనియర్ విభాగంలో సిహెచ్ అక్షయ, పి వర్ష, సిహెచ్ భవాని,బి ఇందు,వి కార్తీక్,జూనియర్ విభాగంలో హెచ్ వర్షిణి, జి సాత్విక, కె ప్రభాస్, సీనియర్ విభా గంలో అనిత,సిహెచ్ సంబరాజ్ఏంపికైనట్లు తెలిపారు. వీరి సెలక్షన్ పట్ల జనగామ షూటింగ్ బాల్ అసోసియే షన్ చైర్మన్ ఇనుగాలా యుగేందర్ రెడ్డి, అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, పురా మని రజాక్, భూక్యా సుధాకర్,పీఈటీ లు సుధాకర్, రాజు, రమేష్, సఫర్, దిలీప్, అజయ్, రానదీప్, చంద ర్ క్రీడాకారులను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గంగారం,మార్చి 02 (జనంసాక్షి) :** గంగారం మండలం కోమట్ల గూడెం జడ్.పి.హెచ్.స్ ఉన్నతపాఠశాలలో 2011-2012లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్క డో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.13 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు.పాల్గొన్నా విద్యార్థులు రవీందం రావు,ప్రవీణ్,మనోజ్,రఘువీరు, శశి,కేకు, విజయ్,ప్రమాద్,అపర్ణ, ప్రవళిక, రవీనా, శిరీష,మానస,శ్రావణి,సమత,తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన కంఠమహేశ్వర స్వామి పండగ



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 02 , (జనంసాక్షి) :** మండలంలోని పాముకూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి-సురమాంబ దేవి,వనం మైసమ్మ పండుగను అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు ఆలయంలో దోర్నపాకు అలంకరణ,జలబిందెల కార్యక్రమం జరిగిం ది.పంచామృతాలతో కంఠ మహేశ్వరుడి ఆలయానికి వెళ్లి జలాభిషేకం చేయడం ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి బాబు గౌడ్, గౌరవ సభ్యులు బత్తిని బుచ్చ య్య గౌడ్, తాళ్లపెల్లి బుచ్చయ్య గౌడ్,బత్తిని రమేష్ గౌడ్,కార్యదర్శి బల్ల రాజు గౌడ్,కోశాధికారి బత్తిని రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రమేష్ గౌడ్, సభ్యులు కనుకటి ఎల్లయ్య గౌడ్,కోతి సంపత్ గౌడ్, రంగు కుమార స్వామి గౌడ్,బత్తిని సంపత్ గౌడ్, తాళ్ల పెల్లి శ్రీధర్ గౌడ్ ప్రజలు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

- సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు ప్రతినిధి, మార్చి 02(జనంసాక్షి) :** సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. కాగా, ఈ పోటీలకు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుబాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడారు. హైదరాబాద్‌లో సైక్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ములుగులో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 50 మంది క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొన్నారని, అందులో రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరైనా ములుగు జిల్లాకు అవార్డు తీసుకొస్తే వారికి తన సొంత డబ్బులతో సైక్లింగ్ పోటీలో పాల్గొనే సైకిల్ బహుమతిగా ఇస్తానని బాదం ప్రవీణ్ అన్నారు. ఈ అవకాశంను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి వేడుకలు



**భూపాలపల్లి, మార్చి 2 (జనంసాక్షి):** మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి వేడుకలు ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుద్దిళ్ళ శ్రీపాద రావు ప్రజా సేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, డీఎల్పీఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.